# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 1 జనవరి 2026 | ■ 10 పేజీలు




# ఎన్నో ఆశలు.. ఎన్నెన్నో ఆకాంక్షలు




# గ్రాండ్ వెల్‌కమ్ 2026




■ కోటి ఆశలతోకొత్త పొద్దు ■ తుళ్లింత.. థ్రిల్లింత ■ పాత సంవత్సరానికి వీడ్కోలు ■ న్యూ ఇయర్‌కు యువత స్వాగతం..

■ అంబరాన్నంటిన వేడుకలు ■ కిటకిటలాడిన బేకరీలు ■ సందడిగా బార్లు, రెస్టారెంట్లు ■ న్యూయర్ సందేశాలతో హోరెత్తిన ఫోన్లు

■ మార్కెట్‌లో న్యూ ఇయర్ సందడి ■ కేకులకు భలే గిరాకీ ■ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జోరు అందుకున్న మద్యం, మాంసం విక్రయాలు

■ ఆనందోత్సవాల్లో మునిగితేలిన యువత ■ ఫాంహౌస్‌లు, పొలాల వద్ద వేడుకలు ■ ప్రధాన వీధుల్లో పోలీసుల భద్రతా చర్యలు..

కాలం నిజంగా బహురూపినే..
ఎంతకూ అర్థం కాదు..మల్లెలను పూయిస్తుంది..
ముల్లులను మొలిపిస్తుంది.. మంచికో.. చెడుకో..!
పువ్వున్న చోటే ముళ్లు కూడా ఉంటాయని
నిన్నటి కాలం మనకొక బతుకు పాఠాన్ని నేర్పింది..!
కాలం ఒక్కరీతిగా సాగిపోదని... కాలానుగుణంగా
మనమే దారి, దిశను మార్చుకోవాలని జీవన సత్యాన్ని
చెప్పకనే చెబుతుంది. అందుకే... నిన్నటి చీకట్లను
పూర్తిగా చెరిపేసి రేపటి కొత్త వెలుగును కళ్లనిండా
నింపుకుందాం.. కాలంతో పాటు జీవన
గమనాన్ని మార్చుకుంటూ ముందుకుపోదాం.


**తీపి, చేదుల కలయికతో కూడిన 2025 సంవత్సరానికి వీడ్కోలు పలికిన యువత నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికింది. 2026లో తమ కలలు నెరవేరాలని, ఉన్నత స్థాయిలో నిలపాలని ఇలా ఎవరికి తోచినవిధంగా వారు ఉత్సాహపూరిత వాతావరణంలో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.** యువత కేకులు కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఒకరినొకరు స్వీట్లు తినిపించుకొని ఆనందోత్సాహాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. విందులు, వినోదాలతో అర్ధరాత్రి వరకు స్నేహితులు, బంధుమిత్రులతో ఆనందంగా గడిపి అనంతరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాగా, మితిమీరిన ఉత్సాహాన్ని పోలీసులు కట్టడి చేశారు. బ్రీత్ ఎనలైజర్లతో ప్రధాన కూడళ్ల వద్ద పోలీసులు పహారా నిర్వహించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టారు.



## సమస్యల పరిష్కారానికి చర్యలు

■ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ■ పొన్నారం గ్రామంలో పర్యటన

■ తనపై వస్తున్న ఆరోపణలపై ఖండన ■ అనుమానం ఉంటే క్షేత్రస్థాయిలో నివృత్తి చేస్తాం



# నామినేటెడ్‌పై ఆశలు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ నామినేటెడ్ పదవుల ప్రకటనతో సందడి ■ కాంగ్రెస్‌లో పదవుల లొల్లి

■ పార్టీ, నామినేటెడ్ పదవుల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రయత్నాలు

■ అవకాశం కోసం ఎమ్మెల్యేలు, మంత్రులు, చుట్టు ఆశావహుల ప్రదక్షిణలు

■ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నేతల విశ్వప్రయత్నాలు ■ కొత్త సంవత్సరంలో భర్తీ చేయనున్న పదవులు

**కాంగ్రెస్‌లో పదవుల లొల్లి మొదలైంది. పార్టీ జిల్లా కార్యవర్గాలు, నామినేటెడ్ ఆపదవులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించడంతో ఆశావహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. రాష్ట్రస్థాయి నామినేటెడ్‌తో పాటు జిల్లా స్థాయి పదవుల కోసం ప్రయత్నిస్తున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలను ప్రసన్నం చేసుకునేందుకు తంటాలుపడుతున్నారు.** పార్టీ సీనియర్ నేతలను కలుస్తూ సహకరించాలని వేడుకుంటన్నారు. గత 12 ఏళ్లుగా పదవులకోసం ఎదురు చూస్తున్న నాయకులు ఈసారి గట్టిగానే ప్రయత్నాలు మొదలు పెట్టారు. ప్రతిపక్షంలో పదేళ్లు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా పదవులు దక్కపోవడంతో కొందరు నాయకులు నారాజ్‌అవుతున్నారు. ఈ క్రమంలోనే పార్టీ ప్రకటన ఆశావహుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఇప్పటికే జిల్లా అధ్యక్షులను నియమించగా ఆ పదవుల కోసం ఎక్కువ మంది పోటీ పడ్డారు. సామాజిక సమీకరణతో సీనియర్ నేతలకు అవకాశం రాలేదు. ఈ క్రమంలో నామినేటెడ్ పదవులను దక్కించుకునేందుకు నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కొంత మంది నాయకులు రాష్ట్ర పీసీసీ నేతలు, ఏఐసీసీ నేతలను కలుండగా, మరికొంత మంది నేరుగా సీఎంనే కలుస్తూ విజ్ఞప్తి చేస్తున్నారు. మొత్తంగా కొత్త సంవత్సరంలో నామినేటెడ్ పదవులు ఎవరిని వరిస్తాయో తెలియాలంటే మరికొంత కాలం వేచిచూడాల్సిందే.



మందుబాబుల గుండెల్లో

## రైల్లు పరిగెత్తించిన పోలీసులు

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం తాగి డ్రైవింగ్ చేసే వారి పట్ల ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కఠిన చర్యలు తీసుకున్నారు. జిల్లా కేంద్రంలో రాత్రి సమయంలో వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహించారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో

## కార్పొరేట్ వైద్య సేవలందించాలి

■ ఆస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందిచాలి..

■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

■ వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షా సమావేశం





# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



- మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు అనేక సంక్షేమ పథకాల అమలు
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- నియోజకవర్గ అభివృద్ధికి కృషి
- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు

**మంచిర్యాల, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల పద్మనాయక కళ్యాణమండపం ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమంతో పాటు మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా పేదింటి ఆడపిల్ల పెళ్లికి ప్రభుత్వం కళ్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ ద్వారా నగదు అందజేస్తుందని తెలిపారు. మంచిర్యాల మండలానికి చెందిన 95 మంది, హాజీపూర్ మండలానికి చెందిన 43 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపారాలలో అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపార రంగాలలో ప్రోత్సహిస్తూ పెట్రోల్ బంకులు, సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు వంటి అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, హాజీపూర్ మండల తహసిల్దార్లు రఫతుల్లా, శ్రీనివాస్ రావు దేశ్ పాండే, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ



**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

మున్సిపాలిటీల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల వారీ ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, లోపాలు లేకుండా నిర్వహించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. మున్సిపాలిటీలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ల వారీ ముసాయిదా ఓటర్ల జాబితా జనవరి 1వ తేదీన సంబంధిత నోటీసు బోర్డులపై ప్రచురించడం జరుగుతుందని వివరించారు. జాబితాలో పేర్లు, చిరునామాలు లేదా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు, అభ్యంతరాలు ఉంటే, నిబంధనల ప్రకారం సకాలంలో సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు లేదా జిల్లా అధికారులకు సమర్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. వారి ద్వారా వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మున్సిపాలిటీల పోలింగ్ స్టేషన్ల వారీ తుది ఓటర్ల జాబితాను 2026 జనవరి 10వ తేదీన ప్రచురించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు, సమగ్ర ఓటర్ల జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అప్పల గణేష్, శ్రావణ్ రెడ్డి, అజంబిన్ యహీయా, రాము, సయ్యద్ హైదర్, నాందేడపు చిన్ను, భరత్వి, మజార్, వినోద్, సాదిక్ పాల్గొన్నారు.





## డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**వాంకిడి, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం వీర్ బాల్ కార్యక్రమాన్ని వాంకిడి మండలం బెండార గ్రామ సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. వీర్ బాల్ దివాస్ కార్యక్రమంలో వాంకిడి మండలంలోని బెండార ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు వ్యాసరచన, క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయి విజేతలుగా నిలిచారు. జిల్లాస్థాయి విజేతలుగా ఎంపికైన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎమ్మెల్యే కోవలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కనకయ్య తెలిపారు. విద్యార్థుల ప్రతిభపై ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సారంగాపూర్‌లో గ్రామసభ

**సారంగాపూర్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ కునేరు భూమన్న,ఉప సర్పంచ్ కృష్ణా రెడ్డిల అధ్యక్షతన గ్రామ సభ సమావేశం నిర్వహించారు. సమావేశాలో గ్రామ అభివృద్ధి ప్రణాళికా, రూపకల్పన, అమలుపై చర్చించి. ముందుగా శుభ్రత, పరిశుభ్రత కింద సీసీ రోడ్డు, మురికి కాల్వలు నిర్మించడం తోపాటు మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తులు, తీర్మానం, చేసినట్లు సర్పంచ్ భూమన్న తెలిపారు. ఈ కార్యక్రంలో వార్డు సభ్యులు కార్యదర్శి కృష్ణ, కారోబర్ ఉమా మహేష్, అంగన్వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎస్పీ

**జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేసిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఈరోజు ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నవీకరించిన ఎస్ హెచ్ ఓ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రారంభించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులు నేరుగా అభిపించే విధంగా నూతన కార్యాలయాన్ని అన్ని హంగులతో ఆధునికరించి నవీకరించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలతో మరింత మంచి సత్సంబంధాలను ఏర్పరచుకొని సిబ్బందికి విధులలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యాధునిక సదుపాయాలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి అందించడం జరిగిందని తెలిపారు. పరిపాలన సౌలభ్యం మరింత సులువుగా ఉండేందుకు కార్యాలయాన్ని ఆధునికరించినట్టు తెలిపారు. జిల్లా ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జీవనం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, ప్రేమ్ కుమార్, ఎస్సైలు నాగనాథ్, అశోక్, రమ్య, ఇసాక్, హరూన్ అలీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ మహాసభ యువజన విభాగం నియామకం

**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**



తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన విభాగం ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కంచం లక్ష్మణ్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. జిల్లాలో ముదిరాజ్ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లక్ష్మణ్ పేర్కొన్నారు. తన నియామకానికి జిల్లా, రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**కుమ్రంభీం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి**

**ఆసిఫాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో గృహ నిర్మాణ శాఖ పిడి ప్రకాష్ రావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, విద్యుత్ శాఖ ఎస్ఈ ఉత్తం జాడేలతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, మండల విద్యాధికారులు, ఎపీఓలు, విద్యుత్ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్లు, పాఠశాలలో అభివృద్ధి పనులు, ఇంకుడు గుంతల నిర్మాణం, ప్రాథమిక పాఠశాలలో సివిల్ పనులు, గ్రామాలలో పారిశుధ్య పనులు, గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పనుల కల్పన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, గృహ నిర్మాణ ఎ.ఈ.లు, పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని ఇంకా పనులు ప్రారంభించని లబ్ధిదారులతో మాట్లాడి త్వరగా వెంటనే పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద మంజూరైన ఇండ్ల పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అంగన్వాడి, పాఠశాల భవనాలకు ప్రధానమంత్రి జుగా క్రింద విద్యుత్ సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద అర్హులైన కూలీలకు పని దినాలు కల్పించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను అధికారులు సమన్వయంతో కృషి చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది కాలంలో జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, ప్రసూతి ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు తదితర అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అందించిన వైద్య సేవల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇన్‌పేషెంట్, అవుట్‌పేషెంట్ సేవలు, ఇతర వైద్య సదుపాయాలు, ఆసుపత్రుల్లో కల్పించిన మౌలిక వసతులపై సమీక్షించారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరింత మెరుగైన వైద్యం అందేలా అన్ని స్థాయిల్లో ప్రత్యేక



శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా వైద్య కళాశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని పేర్కొంటూ విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు. రానున్న రోజుల్లో కూడా మెరుగైన బోధన అందిస్తూ ఇలాంటి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలలో మౌలిక సదుపాయాల పనులు ఏవైనా పెండింగ్‌లో ఉంటే వెంటనే పూర్తి చేసి, విద్యార్థులకు అనుకూల వాతావరణంలో విద్యాభ్యాసం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామీణ ప్రజల కోసం వారి నివాస ప్రాంతాల్లోనే క్షయ వ్యాధిని గుర్తించే పోర్టబుల్ ఎక్స్‌రే యంత్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు క్షయ వ్యాధి నిర్ధారణలో ఈ యంత్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. దీని ద్వారా ప్రజలకు ప్రయాణ భారం తగ్గి, వేగంగా చికిత్స ప్రారంభించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. యంత్రం పనితీరును అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజేందర్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గోపాల్సి సింగ్ సరోజ, సురేష్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు గర్భకోశ వ్యాధి

# నివారణ టీకాలు వేయించాలి

**జిల్లా పశు వైద్యాధికారి రామారావు రాథోడ్**

**తలమడుగు, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
పాడి రైతులు ఆవులు గేదెలలో వచ్చే గర్భకోశ వ్యాధుల పట్ల అప్రంతంగా ఉండాలని జిల్లా పశు వైద్యాధికారి రా మారావు అన్నారు. బుధవారం తలమడుగు మండలం కుచ్చులాపూర్ గ్రామంలో పశువులలో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరా నికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ఆవులు గేదెల్లో గర్భకోశ సంబంధించిన వ్యాధులను ముందే పరీక్షించి వ్యాధిని అరికట్టి చూలు కట్టించే ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆవులు, గేదెలు ఎదకు వచ్చినప్పుడు కూచులపూర్ గ్రామంలో గోపాల మిత్ర ఆశన్న కు సమాచారం ఇచ్చి ఇంజక్షన్ ఇప్పించుకోవాలని చెప్పారు. గ్రామంలోని 20 ఆవులు గేదె లకు గర్భకోశ చికిత్స, 60 సాధారణ అనారోగ్య సమస్యలు కు చికిత్స చెయ్యడం జరిగిందని. గ్రామంలోని 1023 గొర్రెలు మేకలకు నట్టల మందు తప్పడం జరిగింది అన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో

# రైతులకు అధిక లాభం

**వ్యవసాయ విస్తరణ అధికారినీ త్రిసంధ్య**

**జన్నారం, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక లాభం కలుగుతుందని జన్నారం మండలంలోని జన్నారం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారినీ మల్యాల త్రిసంధ్య అన్నారు. బుధవారం మండలం లోని జన్నారం క్లస్టర్ పరిధి లోని లింగయ్య పల్లి గ్రామంలో (న్యాచురల్ మిషన్ ఆన్ న్యాచురల్ ఫామింగ్) పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన సాగు ఖర్చు తగ్గడం, భూమి సారాన్ని పెంచుకోవడం, ఆరోగ్య కరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేసుకోవడం, భూమి సారవంతంగా ఎండిపోకుండా ఉండడం, పర్యావరణా న్ని కాపాడడం వలన రైతులు అధిక లాభాలు పొందు తారన్నారు. అలాగే వరి పంటకు బదులు ఆయిల్ పామ్, పప్పు దినుసులు, మొక్కజొన్న వంటి పంటలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగయ్యపల్లి సర్పంచ్ కొత్తపల్లి వనిత శ్రీనివాస్, ఉప సర్పంచ్ పిండి నరేష్ కృషి సఖి జక్కుల రజిత వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు రైతులు, పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తా



**తానూర్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
హిప్నెల్లి నూతన సర్పంచ్ గంగా సాగర శివరాం బుధవారం తన బాధ్యతలు స్వీకరించారు. గ్రామ అభివృద్ధి తన ధ్యేయమని ఆయన అన్నారు. హంగిర్గ సొసైటీ హెడ్ క్వార్టర్ తానూర్ సిఈఓ భూమయ్య, సాయరెడ్డి, బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ లు సర్పంచ్ ను కలిసి సన్మానించారు. గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, సి.సి. రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందేలా కృషి చేస్తానని శివరాం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది రాకేశ్, మహేష్, బండారే సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది

**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని మాజీ ఎంపీ సోయం బాపూరావు అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదివాసీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియామితులైన సేద్మకి ఆనంద్ రావును పట్టణంలో బుధవారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు శ్రీధర్, అక్కేపెల్లి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు

**నిర్మల్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా సోను మండలంలోని గాంధీ నగర్ గ్రామంలో మత్స్య కార్మిక సంఘం ఏర్పడి 50 సంవత్సరాలు గడిచిన సందర్భంగా బుధవారం సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను జరుపుకున్నారు. మత్స్యక కార్మిక సంఘ అభివృద్ధికి కృషి చేసిన వారికి సన్మానం చేసి అభినందన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యువరాజ్ మాట్లాడుతూ జీవనోపాధి కోసం 50 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతానికి వచ్చిన మత్స్య కార్మికులు సంఘాన్ని ఏర్పాటు చేసుకొని చేపల వృత్తి ద్వారా జీవన ప్రమాణాలను పెంచుకున్నారని గుర్తు చేశారు సంఘం ఐక్యత కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు స్థానిక నాయకులు బసవరాజ్ సాయిలు భీమన్న ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జనవరి 1, 2026 నుండి 31వ తేదీ వరకు జిల్లాలో రహదారి భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా ఎస్.పి. నితిక పంత్ తో కలిసి పోలీస్, రెవెన్యూ, జాతీయ రహదారులు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, రహదారులు భవనాలు, విద్య, వైద్య, కార్మిక, రవాణా, విద్యుత్, మున్సిపల్, ఆర్టిసి శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి భద్రత మాసోత్సవాలను అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో,



కళాశాలలో రోడ్డు భద్రత, రహదారి నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వాహనాల డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహన చోదకులకు వాహన వేగ నియంత్రణ, సీట్ బెల్టు/ హెల్మెట్ ధరించడం, మద్యం తాగి వాహనం నడపడం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాలలో, కళాశాలలో రహదారి భద్రతపై విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించాలని తెలిపారు. జాతీయ రహదారుల సంస్థ అధికారులు జాతీయ రహదారులపై ప్రమాద ప్రాంతాలను గుర్తించి వేగ నియంత్రణ కొరకు ఏర్పాట్లు చేయాలని, వాహన చోదకులకు అర్థమయ్యే విధంగా బోర్డులు, సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. రహదారులు భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు తమ పరిధిలోని రహదారులలో ప్రమాదాలు జరగకుండా అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు జరిగే 10 బ్లాక్ స్పాట్లను గుర్తించామని, 2024 సంవత్సరం కంటే 2025 సంవత్సరంలో ప్రమాదాల సంఖ్య తగ్గిందని తెలిపా రు. ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, పోలీస్ సిబ్బంది సమన్వయం చేసుకుని రహదారి భద్రత మాస ఉత్సవాలను విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ అజయ్ మణికుమార్, అధికారులు పాల్గొన్నారు.




# ఆమ్ ఆద్మీ పార్టీతోనే సమర్థ పాలన

**నిర్మల్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

ప్రజలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ఆమ్ ఆద్మీ పార్టీ నిస్వార్థ పాలనపై దృష్టి పెట్టిందని జిల్లా పార్టీ కన్వీనర్ సయ్యద్ హైదర్ అన్నారు మంగళవారం రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిర్మల్ జిల్లా లో మూడు మున్సిపాలిటీలో ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థులను నిలబెడుతుందని తెలిపారు. సమాజంలో మార్పు అభివృద్ధి కోసం ఆమ్ ఆద్మీ కృషి చేస్తుందని ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు వినోద్ సాదిక్ మహమూద్ పాల్గొన్నారు.

# ఏఎస్పీ సేవలు అభినందనీయం

**నిర్మల్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రాజేష్ మీనా అనతి కాలంలోనే ఎన్నో కేసులను చేదించి శాంతి పద్ధతుల పరిరక్షణలో ప్రధాన భూమిక పోషించాలని జిల్లా జానకి షర్మిల అన్నారు. నిర్మల్ ఏఎస్పీగా విధులు నిర్వహించి బైంసాకు ఏఎస్పీగా బదిలీపై వెళ్తున్న ఆయనకు పోలీస్ శాఖ కార్యాలయంలో సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు ఉపేందర్ రెడ్డి, సాయి కిరణ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.




# యువకుల శ్రమదానం

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

బజార్‌హత్నూర్ నుంచి చింతలసాంగ్వి మీదుగా మోర్కండి వెళ్ళే రోడ్డు కు చింతల సాంగ్వి గ్రామ సమీపంలో సెల్ టవర్ వద్ద ముల మలుపులో పెరిగిన పిచ్చి మొక్కలను ఆదివాసీ యువజన సంఘం చింతల సాంగ్వి గ్రామ యువకులు శ్రమదానం చేసి తొలగించారు. ఇక్కడి మూలమలపుల వద్ద తరుచుగా వాహనాలకు ప్రమాదాలు జరగడంతో రాకపోకలకు చాలా ఇబ్బంగా మారడం చూసిన ఆదివాసీ యుత్ సభ్యులు పిచ్చి మోక్కలను తొలగించారు. ఇక్కడున్న సూచిక బోర్డును కూడా సరి చేశారు. దీంతో వాహనదారుల ఇబ్బందులు దూరమైయాయని ఆదివాసీ యూత్ అధ్యక్షులు



సిడాం శుభాష్ అన్నారు. యూత్ సభ్యులు చేసిన ఈ మంచి పనికి పలువురు అభినందించారు.



# అనారోగ్యంతో హోంగార్డు మృతి

**జన్నారం, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

జన్నారం పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న మండలంలోని పొన్కల్ చెరుకుగూడెంకు చెందిన, హోంగార్డు మంత్రి రాములు(50) బుధవారం తెల్లవారుజామున ఇంటి వద్ద మృతిచెందారు. పోలీస్ శాఖలో హెూంగార్డుగా పనిచేస్తున్న రాములు గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నారు. తన ఇంటి వద్ద మృతిచెందారు. మృతునికి భార్య పద్మతో పాటు 9ఏండ్ల కుమార్తె రశ్మిత ఉన్నారు. రాములు మృతదేహం వద్ద భార్య, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. రాములు విధి నిర్వహణలో అధికారుల ఆదేశాలను పాటిస్తూ, ప్రజలతో మమేకమై మంచి పేరు తెచ్చుకున్నారు. రాములు మృతి పట్ల పోలీసులు ప్రగాఢ సంతాపం వ్యకం చేశారు.

# ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీ

## ఒకరికి తీవ్ర గాయాలు

**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జాతీయ రహదారి సమీపంలో ఆర్టీసీ బస్సును ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామీణ ఎస్సై విష్ణువర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం. . మహారాష్ట్రలోని కిన్వాట్ తాలూకా వాయుబజార్ కు చెందిన గోవింద్ ద్విచక్ర వాహనంపై ఆదిలాబాద్ నుంచి మహారాష్ట్ర వైపునకు వెళ్తున్నాడు. ఆదిలాబాద్ నుంచి దీపాయిగూడ -కూర బస్సు జైనథ్ మండలం కరంజి వైపునకు వెళ్తాంది. మార్గంమధ్యలో జంధాపూర్ జాతీయ రహదారిపై వంతెన సమీపంలో ఆర్టీసీ బస్సును ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో గోవిందుకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు



క్షతగాత్రుడిని రిమ్స్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

# మనస్థాపంతో వృద్ధుడి ఆత్మహత్య

**లోకేశ్వరం, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

కుటుంబ సభ్యులు ఇంటి పక్కన షెడ్డు వేసి అందులో ఉంచడం సహించలేక మనస్థాపంతో పురుగుల మందు సేవించిన వృద్ధుడు చికిత్స పొందుతూ మరణించిన సంఘటన లోకేశ్వరం మండలంలో జరిగింది. వయస్సు పైబడిన వృద్ధుడు మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ.. మంచం నుండి లేవలేని స్థితిలో మలమూత్రాలు పడుకున్న చోటే చేస్తుండడం సహించలేని కుటుంబ సభ్యులు ఇంటి పక్కన రేకుల షెడ్డులో ఉంచడంతో మనస్థాపానికి గురైన వ్యక్తి మరణించిన సంఘటన లోకేశ్వరం మండలంలో జరిగింది. ఎస్ ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన గంప భోజన్న (78) అనారోగ్యం బారిన పడడంతో పాటు మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ.. లేవలేని స్థితిలో పడుకున్న చోటే మలమూత్రాలు చేస్తుండడంతో కుటుంబ సభ్యులు ఇంటి పక్కన షెడ్డు వేయించి అందులో ఉంచడంతో మనస్థాపానికి గురై గత సోమవారం పురుగుల మందు తాగగా.. కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా.. బుధవారం మధ్యా హ్నం మరణించాడని మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# శుభాకాంక్షలు తెలిపేవారు పుస్తకాలు తీసుకురావాలి

**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తనను కలవడానికి వచ్చిన సందర్శకులకు 'కం విత్ బుక్' అనే నినాదంతో ఒక వినూత్నమైన సామాజిక బాధ్యతతో కూడిన విజ్ఞప్తి చేశారు. పిల్లల సాహిత్య పుస్తకాలను తీసుకువచ్చి పాఠశాల గ్రంథాలయాలకు విరాళంగా అందించాలని ఆయన సూచించారు.

# బీఎస్ఎన్ఎల్ కాఫర్, ఓఎఫ్సీ కేబుల్ చోరీ

**భీమిని, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

భీమిని మండలం కేంద్రంలో బుధవారం తెల్లవారుజామున బీఎస్ఎన్ఎల్ కాఫర్,ఓ ఎఫ్సీ కేబుల్‌ను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. సంఘటన వివరాలు ఇలావున్నాయి. మండల కేంద్రం ప్రధాన రహదారిలో ఉన్న బీఎస్ఎన్ఎల్ కేబుల్, ఓఎఫ్సీ కేబుల్ ను సైతం చోరీ మండలంలో కలకలం రేపింది. దొంగలు ప్రత్యేక వాహనంలో వచ్చి అత్యంత విలువైన కాఫర్, ఓఎఫ్సీ కాబుల్ ను ఎత్తుకెళ్లారు. టవర్ ఎక్కి మరి కేబుల్‌ను కట్ చేసి ఎత్తుకెళ్లారు. కేబుల్ తోపాటు సీసీ కెమెరాలు కూడా ఎత్తుకెళ్లారు. దుండగులు బీఎస్ఎన్ఎల్ కేబుల్‌నే టార్గెట్‌గా చేసుకొని చోరికి పాల్పడుతున్నారు. పక్షం రోజుల క్రితం నుంచి నెన్నెల, బెల్లంపల్లి మండలాల్లో బీఎస్ఎన్ఎల్ కేబుల్‌ను దొంగతనం జరిగినది. కాఫర్, ఓఎఫ్సీ కాబుల్ లక్ష్యంగా ఈ దొంగతనాలు జరగడం గమనార్హం. నెన్నెల మండల కేంద్రం, బెల్లంపల్లి మండలంలోని చిన్నభూద గ్రామంలో బీఎస్ఎన్ఎల్ కాఫర్, ఓఎఫ్సీ కేబుల్ ను ఎత్తుకెళ్లారు. బీఎస్ఎన్ఎల్ లక్ష్యంగా జరుగుతోన్న వరుస దొంగతనాలు బెల్లంపల్లి నియోజకవర్గంలో కలకలం రేపుతున్నాయి. అత్యంత విలువైన కాఫర్, ఓఎఫ్సీ కేబుల్ లక్ష్యంగా చేసుకొని దొంగలు వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ



దొంగత నాలకు పాల్పడుతున్నది ఒకే ముఠా అనే అనుమానాలు కూడా వ్యక్తమవు తున్నాయి. ఈ దిశగా పోలీసులు దర్యాపు చేస్తే దొంగతనాల గుట్టు బయట పడుతుందని పలువురు భావిస్తున్నారు. బీమినీ మండల కేంద్రంలో జరిగిన దొంగతనం ఘటనా స్థలాన్ని పోలీసులు సందర్శించి దర్యాప్తు చేపట్టారు.

# ప్రతి ఒక్కరూ రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం స్థానిక బొక్కల్‌గూడలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికి గ్రామదేవతకు పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్‌తో పాటు అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రాజ్యాంగం గురించి అవగాహన కలిగి ఉండాలని, అన్ని వర్గాల ప్రజలకు హక్కులు రాజ్యాంగం ద్వారానే లభిస్తున్నాయని తెలిపారు. విద్య ద్వారా గౌరవం లభిస్తుందని, విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. ఆడపిల్లలకు ఎలాంటి పరిమితులు విధించకుండా తల్లిదండ్రులు వారి విద్య, భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. సమాజంలో మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత చెడిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, వాటిపై జిల్లా యంత్రాంగం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ సేవాభావంతో పనిచేయాలని, మంచి పనుల ద్వారా సమాజంలో చిరస్థాయిగా నిలవాలని సూచించారు. గుట్కా వంటి క్యాన్సర్ కారకమైన చెడు అలవాట్లను విడిచిపెట్టి, ఆరోగ్యంపై




దృష్టి సారిస్తూ కొత్త సంవత్సరం నుండి మంచి తీర్మానాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వృద్ధులకు చేతికర్రలు, మంకీ క్యాపులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, అర్బన్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ అశోక్, ఎంఈవో సోమయ్య, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శశికాంత్, తోట విజయ్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవిదాస్, రెవెన్యూ సిబ్బంది ప్రకాష్, కాలనీ వాసులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన

**వాంకిడి, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని అర్జుగూడలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాంకిడి ఎస్ఐ మహేందర్ బుధవారం రాత్రి ప్రజలకు అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, వాటి కారణంగా ప్రాణనష్టం సంభవించే అంశాలపై ఆయన వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా వాహనాలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ కోర్ టెక్నికల్ బృందాన్ని అభినందించిన ఎస్పీ



**నిర్మల్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఐటీ కోర్ టెక్నికల్ బృందం రాష్ట్ర అదనపు డీజీపీ (టెక్నికల్ సర్వీసెస్) వివి శ్రీనివాస్ రావు చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకుంది. బుధవారం జిల్లా ప్రధాన పోలీసు కార్యాలయంలో ఎస్పీ జానకి వారిని అభినందించారు. భవిష్యత్తులో ఇదే ఉత్సాహంతో పనిచేసి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సైబర్ నేరాల నియంత్రణ, డిజిటల్ పర్యవేక్షణ, డేటా నిర్వహణ, ఆధునిక పోలీస్ సిబ్బందికి సాంకేతిక మద్దతు అందించడంలో బృందం కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

## అష్ట గ్రామంలో 100 ఎల్ఈడీ దీపాల ప్రారంభం

**ముథోల్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

ముధోల్ మండలం అష్ట గ్రామంలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం గ్రామ ప్రధాన రహదారిపై 100 వాట్ల ఎల్ఈడీ వీధి దీపాలను ప్రారంభించారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని, వెలుతురు పెరగడం వల్ల రాత్రి వేళల్లో ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని సర్పంచ్ తెలిపారు. గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. వెలుగులతో నిండిన ప్రధాన రహదారిని చూసి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.



# భీమయ్యక్ జాతర పోస్టర్ల ఆవిష్కరణ



**ఆసిఫాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

శ్రీ భీమయ్యక్ దేవస్థాన జాతర పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోవలక్ష్మికొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా, తిర్యాణి మండలం దంతన్‌పల్లిలోని శ్రీ భీమయ్యక్ దేవస్థాన జాతర ఉత్సవాల పోస్టర్‌ను బుధవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి తన నివాసంలో ఆవిష్కరించారు. 2026 జనవరి 8 నుంచి 10 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ జాతరకు ఎమ్మెల్యేను కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం చేయాలి

## నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**ముథోల్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

బైంసా పట్టణంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల వినతులను స్వీకరించిన ఆమె, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. గతంలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను కూడా వేగంగా పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రాజేష్ మీనా పాల్గొన్నారు.




# ఉద్యోగులకు పదవీ విరమణ సహజం

**ఆసిఫాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

ఉద్యోగులకు పదవి విరమణ సహజమని అటవీ శాఖ అడ్మినిస్ట్రేటివ్ అధికారి వెంకటకృష్ణ అన్నారు. జిల్లా అటవీ శాఖలో 37 సంవత్సరాలుగా ఎఫ్బిఓ, ఎఫ్ఎస్ఓగా సేవలు అందించి పదవి విరమణ చెందుతున్న నాజీర్ హుస్సేన్ కు జిల్లా కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి స్థానిక అటవీ రేంజ్ అధికారి గోవింద్ చంద్ సర్దార్, ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఫ్ఆర్వో రమాదేవి, అటవీశాఖ అసోసియేషన్ అధ్యక్షుడు యోగేష్‌లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉద్యోగంలో ప్రజలకు ఏ విధంగా సేవ చేసామనేది పదవీ విరమణ తర్వాత పేరు తెస్తుందన్నారు. ప్రభుత్వ శాఖలో పదవీ విరమణ సహజమని శేష జీవితం సుఖసంతోషాలతో గడపాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.






## ఆరోగ్య పాఠశాలలో ఆరు సూత్రలను విద్యార్థులు పాటించాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**

ఆరోగ్య పాఠశాలలోని ఆరు సూత్రలను విద్యార్థులు నిరంతరం అవలంభించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాసలతో అలరించారు. అనంతరం ఆరోగ్య పాఠశాల ప్రముఖ్యతను తెలియజేసేలా ఉపాధ్యాయులు విద్యార్థులతో తయారు చేయించిన టీఎల్ఎంలను ప్రదర్శించగా కలెక్టర్ తిలకించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులను మంచి ఆరోగ్య అలవాట్లవైపు మళ్లీంచేందుకు చెడు వ్యాసనల దూరంగా ఉంచడం కోసం ఆరోగ్య పాఠశాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. విద్యార్థుల్లో సెల్ఫ్ కాన్ఫిరెన్స్ పెంచడంతో పాటు పౌష్టికాహారం, మదాకద్రావ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావం గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రతి నెల స్టూడెంట్స్ చాంప్లను ఎంపిక చేసి ప్రోత్సహిస్తున్నామన్నారు. అలాగే జనవరిలో ఆరోగ్య పాఠశాలపై పరీక్ష నిర్వహించి ప్రతిభ కనబర్చి విద్యార్థులకు నగదు. బహుమతులను అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంతో విద్యార్థులు కూడా ఉత్సహంగా ఉంటారన్నారు. తద్వారా చదువుల్లో ఏకగ్రత పెరిగి మంచి ఫలితాలు వస్తాయన్నారు. దీని కారణంగా విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరుకొవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్బంగా జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల పనితీరు, నిర్వహణ, ఇతర ప్రమాణాల ఆధారంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి కలెక్టర్ ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఆరోగ్య పాఠశాల కో ఆర్డినేటర్ అజయ్, ఉపాధ్యాయులు తిరుపతి, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బందికి క్రమశిక్షణ తప్పనిసరి

- సాయుధ పోలీసుకు క్రమశిక్షణ కీలకం
- అందరికి సమానమైన విధులను కేటాయించాలి
- ఆయుధాలను శుభ్రపరుస్తూ ఉండాలి
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)** సాయుధ పోలీసు సిబ్బందికి క్రమశిక్షణతో పాటు నిజాయితీ తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. వార్షిక తనిఖీలలో భాగంగా స్థానిక పోలీసు సాయుధ ముఖ్య కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించడం జరిగింది. మొదటగా హెడ్ క్వార్టర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి పూల మొక్క అందజేసే స్వాగతం పలికారు, సాయుధ పోలీసు సిబ్బందిచే ఏర్పాటుచేసిన గౌరవ వందనాన్నీ జిల్లా ఎస్పీ స్వీకరించి, సిబ్బందితో మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. సిబ్బందికి కేటాయించిన కిట్ ను పరిశీలించి వారికి సంబంధించిన ఆర్టికల్స్ ను వారికి అందజేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విధులను నిర్లక్ష్యాన్ని వహించకూడదని తెలిపారు. సిబ్బంది కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ సక్రమంగా నిర్వహించాలి అని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విధులకు అనవసరంగా గైర్హాజరైన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు సాయుధ కార్యాలయంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క ఆయుధాన్ని పూర్తిగా శుభ్రపరుస్తూ ఉండాలని తెలిపారు. యువ పోలీసులకు సాంకేతికపరమైన విధులను కేటాయించడం జరుగుతుందని, ఉత్సాహం ఉన్నవారికి సంబంధిత విభాగాలలో విధులను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు సాయుధ పోలీసులు సంసిద్ధంగా ఉంటూ ఎల్లవేళలా అప్రమత్తమై ఉండాలని సూచించారు. విధులలో ఎలాంటి సమస్యలున్న, ఇబ్బందులున్న తన వద్దకు వచ్చి తెలియజేయాలని వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. సిబ్బంది వారికి ఉన్నటువంటి సెలవు దినాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పెషల్ పార్టీ సిబ్బంది విధులలో లాఠీని తప్పకుండా తీసుకువెళ్లాలని సూచించారు. సిబ్బంది విధులను రొటేషన్ పద్ధతిలో నిర్వహించాలని అధికారులకు సూచించారు. పోలీసు సిబ్బందికి ప్రతి ఒక్కరికి విడతలవారీగా సమానమైన విధులు కేటాయించి ఎలాంటి భేద భావాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా పోలీస్ హెడ్ క్వార్టర్ లో ఉన్న మోటార్ వెహికల్ అధికారి కార్యాలయాన్ని పోలీసులు వినియోగిస్తున్న వాహనాలను, వాటి రికార్డులను పరిశీలించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని స్టోర్స్ విభాగాన్ని పరిశీలించారు. తదుపరి హెూంగార్డ్ కార్యాలయము ను పరిశీలించి హెూంగార్డు సిబ్బంది చేస్తున్న విధులపై పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. సర్వీస్ నందు చేసిన విషయాలను ఒక రికార్డు నందు పొందుపరచాలని సూచించారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టీ మురళి, ఎన్ చంద్రశేఖర్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు రాకేష్, గోపి,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

# నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా ప్రజలందరికీ, జిల్లా అధికార యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం 2026 జిల్లా ప్రజల జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు, ఆరోగ్యం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. గత ఏడాదిలో జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో అధికారులు అంకితభావంతో పనిచేశారని ప్రశంసించారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో జిల్లా వ్యవసాయం, విద్య, వైద్యం, మౌలిక వసతులు, సంక్షేమ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు. రాబోయే సంవత్సరంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తిస్థాయిలో అందేలా అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. అలాగే ప్రజలు కూడా ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించి, జిల్లాను అన్ని రంగాల్లో ముందువరుసలో నిలిపేలా భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆదివాసీలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**గుడిహత్నూర్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)** ఆదివాసీలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా పిలుపునిచ్చారు. గుడిహత్నూర్ మండలంలోని గర్కంపేట్ గ్రామంలో బుధవారం ఆదివాసీలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్య, వైద్య రంగాల్లో ప్రభుత్వం అందిస్తున్న సేవలను నిర్లక్ష్యం చేయకుండా వినియోగించుకోవాలన్నారు. పిల్లలు బడిబయట తిరగకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్య అందేలా చూడాలని సూచించారు. అలాగే గుట్కా, తంబాకు వంటి దురలవాట్లను వీడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్య సేవలు పొందాలని, జ్వరాలు వంటి అనారోగ్య సమస్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్ఎంపీల వద్ద చికిత్స తీసుకోవద్దని స్పష్టం చేశారు. జిల్లాలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో గత రెండు నెలల నుంచే మారుమూల ఆదివాసీ గ్రామాలకు దుప్పట్లు పంపిణీ చేయాలని వివిధ శాఖల అధికారుల సహకారంతో ప్రణాళిక రూపొందించినప్పటికీ, ఎన్నికల కోడ్ కారణంగా కొంత జాప్యం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మడావి కేశవ్, ఉపసర్పంచ్ భీంరావ్ గ్రామ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. సోమార్‌పేట్ నుంచి న్యూసోమార్‌పేట్‌కు మంజూరైన బీటీ రోడ్డును త్వరలోనే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. గర్కంపేట్ పంచాయితీకి అవసరమైన అన్ని ప్రభుత్వ పథకాలు అందేలా జిల్లా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఈవో మనోహర్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్, మండల ప్రత్యేకాధికారి సునీత, డీపీవో రమేష్, ఎంపీడీవో ఇంతియాస్, ఎంపీవో దిలీప్, అధికారులు పాల్గొన్నారు.



# చేతిపంపులకు మరమ్మతులు

**వాంకిడి, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)** మండలంలోని బంబార గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ, బారెగూడ ప్రాంతాల్లో గత నెల రోజులుగా పనిచేయని చేతిపంపులకు బుధవారం మరమ్మత్తులు చేపట్టారు. గ్రామ సర్పంచ్ బెండరే కృష్ణాజీ, ఉప సర్పంచ్ జాడి సంతోష్ ఆధ్వర్యంలో చేతిపంపులను సరిచేసి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. చేతిపంపులు పనిచేయక తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామ పాలకవర్గం వెంటనే స్పందించి సంబంధిత సిబ్బందితో మరమ్మత్తులు చేయించి సమస్యకు పరిష్కారం చూపిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**మామడ, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)** మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన మేక రఘు (36) గత మూడు రోజుల క్రితం నిర్మల్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో తలకు బలమైన గాయం కావడంతో నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అందరితో కలిసి మెలిసి ఉండే రఘు అనంతలోకాలకు వెళ్లడంతో కుటుంబ సభ్యులు, మిత్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.



# మందుబాబుల గుండెల్లో రైల్లు పరిగెత్తించిన పోలీసులు





**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం తాగి డ్రైవింగ్ చేసే వారి పట్ల ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కఠిన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై పోలీసులు రాత్రి సమయంలో వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహించి, వాహనదారుల గుండెల్లో రైలు పరిగెత్తించారు. మద్యం తాగి డ్రైవింగ్ చేసిన వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ తెలిపారు. రాత్రి సమయాలలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారని, అయినప్పటికీ పోలీస్ శాఖ వారు ఇచ్చిన సూచనలను




పాటించకుండా తమ ఇష్టారీతిగా మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేయడం కూడా చేస్తామని తెలిపారు. డిసెంబర్ 31వ తేదీ మద్యం తాగి ఎంజాయ్ చేద్దామని అనుకున్న మందుబాబులకు పోలీస్ శాఖ కొరడా రులిపించడంతో ప్రమాదాలను కొంతవరకైనా నివారించే అవకాశం ఉందని వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ శాఖ తీసుకున్న నిర్ణయం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డీఎస్పీ జగన్ రెడ్డి, సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, ప్రణయ్ కుమార్ పాల్గొన్నారు.

# అవగాహన సదస్సులు నిర్వహించాలి

**అట్రాసిటీ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలి**

**అధికారులకు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఆదేశం - కేసుల విచారణను వేగవంతం చేస్తాం : ఎస్పీ నితికా**

**ఆసిఫాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం, పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లా ఎస్పీ నితిక పంత్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అట్రాసిటీ కేసులపై అధికారులు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో అట్రాసిటీపై 32 కేసులు నమోదయాయని, 29 కేసులలో బాధితులకు 20 లక్షల రూపాయల పరిహారం మంజూరు అయిందని, ఈ నగదు బాధితుల బ్యాంకు ఖాతాలలో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అట్రాసిటీ కేసులలో బాధితులకు సత్వర న్యాయం, పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి నెల 30వ తేదీన గ్రామాలలో స్థానిక తహసీల్దార్, ఎస్ ఐ., ఇతర అధికారులతో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి చట్టాలపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కుల వివక్ష లేకుండా అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు.ఎస్. పి. మాట్లాడుతూ అట్రాసిటీ కేసులపై పూర్తి స్థాయి విచారణ జరిపి నేరం చేసిన వారికి శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



బాధితులకు న్యాయం చేస్తున్నామని, అట్రాసిటీ కేసుల విచారణను వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డి.ఎస్.పి., షెడ్యూల్ కురముల అభివృద్ధి అధికారి అశోక్, సత్యజిత్ మండల్, జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, మానిటరింగ్ కమిటీ సభ్యులు కేశవరావు, అశోక్, పాల్గొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భావన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి లతో కలిసి మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహి ళా సాధికారత కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వీర్ బాల్ దివస్ కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో విద్యను అభ్య సించాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, ఉపన్యాస, వ్యాసరచన, రంగోలి, చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రం, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, బాలల సంరక్షణ అధికారి మహేష్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త శారద, సభ్యులు రాణి, మమత, సఖి సిబ్బంది పాల్గొన్నారు.



## సమష్టి కృషితో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

**డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో సమిష్టి కృషితో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని ఖానాపూర్ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం ఖానాపూర్ నివాసంలో మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎఫ్ఎసిఎస్ మాజీ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన కలిసి సన్మానం చేశారు. రాబోయే మున్సిపల్ జడ్పీటిసి ఎంపిటిసి ఎన్నికలు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తల కు తప్పకుండా పార్టీ ద్వారా అవకాశాలు లభి స్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు, కార్యకర్తలున్నారు.



## సులభ్ కాంప్లెక్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
సులభ్ కాంప్లెక్స్‌ను సద్వినియో గం చేసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఏరియాలోని ఆటో స్టాండ్ వద్ద వాల్మీకి సఫాయి కర్మచారి సేవా సంఘ్ ఆధ్వర్యంలో బి. ఓ. టి. పద్ధతిలో నిర్మించిన సులభ్ కాంప్లెక్స్ ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గజానన్, సిబ్బంది పాల్గొన్నారు.

# మంచిర్యాల కార్పొరేషన్‌లో.. ఎగిరేది కాషాయ జెండానే

**మంచిర్యాల, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో మంచిర్యాల కార్పొరేషన్‌లో ఎగిరేది కాషాయ జెండానేనని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు జరిగినా గెలిచేది బీజేపీయేనని తెలిపారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌ను బీజేపీ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని, ఇందుకు నాయకులు, కార్యకర్తలు అంకిత భావంతో కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, నాయకులు గాజుల ముకేష్‌గౌడ్, అమిరిశెట్టి రాజ్‌కుమార్, రమేష్,చక్రవర్తి, శ్రీశైలం, వెంకటేశ్వర్ రావు, కృష్ణమూర్తి, తిరుపతి, సతీష్ రావు, శ్రీదేవి, కమలాకర్ రావు, అశోక్‌వర్ధన్, రఘునందన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




## గిరిజనులకు శాశ్వత ఇళ్ల నిర్మాణానికి కృషి..

నియోజకవర్గంలో గిరిజనుల కు శాశ్వత ఇళ్ల నిర్మాణానికి కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. బుధవారం కౌటాల మండల కేంద్రంలోని 38 మంది గిరిజన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని గిరిజనుల కోసం సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి 500 అదనపు ఇళ్ల నిర్మాణానికి మంజూరు చేయించానని తెలిపారు. లబ్ధిదారులు త్వరగా ఇళ్లను మొదలు పెట్టి పూర్తి చేయాలని సూచించారు.

## ప్రతీ కొలం గిరిజన కుటుంబానికి పక్కా ఇల్లు

**ఉట్నూర్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషితో రాష్ట్రంలోని ఆదిమ గిరిజన తెగ (పీవీటీజీ)లకు చెందిన గిరిజనులకు రూ. 5 లక్షలతో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని రాజ్ గోండు సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎం పీ సోయం బాపూరావు అన్నారు. బుధవారం ఇంద్రవెల్లి మండలంలోని పాటగూడ లోని కొలం గిరిజనులకు చలి నుండి రక్షణకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ... ఆదివాసుల శ్రేయోభిలాషి వరంగల్ జిల్లా మంగునూర్ ఏసీపీ వెంకటేష్ ఆధ్వర్యంలో చలి దుప్పట్లను రాజ్ గోండు సేవా సమితి ఆధ్వర్యంలో పంపిణీ చేయాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కృషితో ప్రతి కొలంగిరిజన కుటుంబానికి పక్కా ఇల్లు మంజూరు అయ్యాయన్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని అటవీ శాఖ అధికారులు ఉమ్మడి జిల్లాలో 42 గ్రామాల్లో అడ్డుకుంటున్నారని, ఈ విషయాన్ని కొలం నాయకులను త్వరలో ఢిల్లీకి తీసుకువెళతామన్నారు.



# ధురంధర్' సినిమాకు 90 కోట్ల నష్టం!

ఈ ఏడాది చివర్లో బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్' సినిమా అంచనాలకు మించి విజయం సాధించి కొత్త రికార్డులను సృష్టించింది. భారీ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. అయితే, అంతర్జాతీయ స్థాయిలో ఒక కీలక మార్కెట్‌లో మాత్రం ఈ సినిమాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. డిసెంబర్ 5న భారత్‌తో పాటు యూరప్, ఉత్తర అమెరికా దేశాల్లో ఘనంగా విడుదలైన ఈ చిత్రం, పశ్చిమాసియా (గల్ఫ్ దేశాల్లో) మాత్రం నిషేధానికి గురైంది. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా మరియు యూఏఈ వంటి దేశాల్లో ఈ సినిమాను విడుదల చేసేందుకు అక్కడి ప్రభుత్వాలు అనుమతించలేదు. పాకిస్థాన్‌కు వ్యతిరేక అంశాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కించడమే ఈ నిషేధానికి ప్రధాన కారణమని బాలీవుడ్ మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. గల్ఫ్ మార్కెట్‌లో సినిమా విడుదల కాకపోవడం వల్ల సుమారు రూ. 90 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు విదేశీ పంపిణీదారు ప్రణబ్ కపాడియా వెల్లడించారు. "సాధారణంగా గల్ఫ్ దేశాల్లో భారతీయ యాక్షన్ చిత్రాలకు మంచి ఆదరణ ఉంటుంది. అక్కడి ప్రేక్షకులు కూడా ఈ సినిమాను ఎంతగానో ఆదరిస్తారని ఆశించాం. కానీ, మా ప్రయత్నాలు ఫలించలేదు. అక్కడ విడుదల కాకపోవడం వల్ల భారీ ఆదాయాన్ని కోల్పోయాం. ఏదేమైనా ఆయా దేశాల నిబంధనలు, అక్కడి ప్రజల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత మాపై ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఒకవైపు గల్ఫ్ దేశాల్లో ఎదురుదెబ్బ తగిలినప్పటికీ, ఇతర ప్రాంతాల్లో మాత్రం 'ధురంధర్' వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. దేశీయ మార్కెట్‌తో పాటు ఇతర విదేశీ మార్కెట్లలో భారీ వసూళ్లను సాధిస్తూ, ఇప్పటివరకు ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1,100 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లను రాబట్టింది. పవర్‌ఫుల్ యాక్షన్ సన్నివేశాలు, కథాబలం తోడవ్వడంతో ఈ ఏడాది బిగ్గెస్ట్ హిట్‌లలో ఒకటిగా నిలిచింది.



# 'టాక్సిక్' నుంచి నయనతార ఫస్ట్ లుక్

'KGF' సిరీస్ వంటి మెగా బ్లాక్‌బస్టర్ తర్వాత కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్‌అప్స్' (Toxic: A Fairy Tale For GrownUps) (Toxic). నేషనల్ అవార్డు విన్నర్ గీతూ మోహన్ దాస్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి కియారా ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా నయనతార ఫస్ట్‌లుక్‌ను వదిలింది. ఈ సినిమాలో నయనతార గంగా అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. తాజాగా విడుదలైన పోస్టర్‌లో నయనతార లుక్ చాలా ఇంటెన్సివ్‌గా ఉంది. యష్ సరసన నయనతార నటిస్తుండటం ఇదే మొదటిసారి కావడంతో ఈ కాంబినేషన్ పై భారీ హైప్ క్రియేట్ అయ్యింది. KGF 2 వంటి భారీ విజయం తర్వాత యష్ నటిస్తున్న సినిమా కావడంతో దీనిపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రాన్ని 2026 మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. ఉగాది, గుడి పడ్వా మరియు ఈద్ పండుగల సెలవులను క్యాష్ చేసుకునేలా ఈ డేట్‌ను ఫిక్స్ చేసినట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాను ఇంగ్లీష్, కన్నడ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరిస్తున్నారు. వీటితో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం వంటి పలు భారతీయ భాషల్లో డబ్ చేసి విడుదల చేయనున్నారు. కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ మరియు మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్లపై వెంకట్ కె. నారాయణ, యష్ సంయుక్తంగా ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# ఈ ప్రయాణం చాలా స్పెషల్..



క్రేజీ బ్యూటీ వైష్ణవి చైతన్య నటిస్తున్న తాజా చిత్రం 'ఎపిక్' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు క్రియేట్ చేస్తోంది. ఈ సినిమాలో ఆమె మరోసారి ఆనంద్ దేవరకొండ సరసన హీరోయిన్‌గా నటిస్తుండటం విశేషం. '90s బయోపిక్' వెబ్ సిరీస్‌తో యువత హృదయాలను దోచుకున్న దర్శకుడు ఆదిత్య హాసన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటంతో, ఈ ప్రాజెక్ట్‌పై ప్రారంభం నుంచే ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు వైష్ణవి చైతన్య సోషల్ మీడియా ద్వారా అధికారికంగా వెల్లడించింది. సెట్‌లో చివరి రోజు.. కానీ జ్ఞాపకాలు మాత్రం జీవితాంతం నిలిచిపోయేలా ఉన్నాయి. ఈ ప్రయాణం నాకు కేవలం ఒక సినిమా షూటింగ్‌గా కాకుండా, ఒక అందమైన జీవిత అనుభవంగా మారిపోయిందని ఎమోషనల్ అయింది. అలాగే ప్రతి రోజు కొత్త ఉత్సాహం, కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం, హృదయాన్ని తాకే క్షణాలతో నిండిపోయింది. కెమెరా ఆన్ అయ్యే ముందు నుంచే, కట్ అన్న తర్వాత కూడా ప్రతి క్షణం ఆనందం, నవ్వులు, ఆప్యాయతతో నిండిపోయిందని చెప్పింది. ఈ సినిమా సెట్‌లో గడిపిన సమయం తనకు ఎంతో ప్రత్యేకమంటూ పేర్కొంది. ఇక్కడ కలిసిన ప్రతి వ్యక్తి నా జీవితంలో ఒక మధురమైన జ్ఞాపకంగా మారిపోయారు. సహనటులు, దర్శకుడు, సాంకేతిక బృందం, ప్రతి ఒక్కరూ కలిసి ఒక కుటుంబంలా మారిపోయారు ఒకే లక్ష్యంతో, ఒకే కలతో ముందుకు సాగిన ఈ ప్రయాణం నాకు ఎంతో బలాన్ని, సానుకూలతను ఇచ్చిందంటూ తన స్పెషల్ మూమెంట్స్ గురించి వివరించింది. ప్రతి రోజు సెట్‌లోకి అడుగుపెట్టినప్పుడు ఒక ప్రత్యేకమైన ఎనర్జీ అనిపించేది. ఆ ప్రేమ, ఆ గౌరవం, ఆ స్నేహం ఇవన్నీ నేను ఎప్పటికీ మర్చిపోలేను. ఇంత అందమైన అనుభవంలో భాగమయ్యే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇప్పుడు ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే రోజును ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. త్వరలోనే ఈ ప్రయాణ ఫలితం మీ ముందుకు రానుంది. అప్పటివరకు ఈ జ్ఞాపకాలను హృదయంలో దాచుకుని, కృతజ్ఞతతో ముందుకు సాగుతున్నానని రాసుకొచ్చింది. అంతేకాకుండా మూవీ టీమ్‌తో తీసుకున్న ఫొటోలను షేర్ చేసింది.

# హీరో నవీన్ పొలిశెట్టి పెళ్లి రిసెప్షన్..



నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి జంటగా వస్తున్న చిత్రం 'అనగనగా ఒకరాజు'. జనవరి 14న సంక్రాంతికి విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్స్ నెక్స్ట్ లెవల్‌లో దూసుకుపోతున్నాయి. ఈ క్రమంలోనే 'రాజు గారి పెళ్లి రిసెప్షన్ వేడుక' పేరుతో మీడియా మిత్రులతో సంభాషించారు. తమ మూవీని జనాల్లోకి వెళ్లేలా చేయడంలో సక్సెస్ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడినన హీరో నవీన్ పొలిశెట్టి.. 'ఈ సినిమా చాలా బాగా వచ్చింది. ఆద్యంతం వినోద భరితంగా ఉంటుంది. ఇంత మంచి సినిమాను సంక్రాంతికి విడుదల చేస్తేనే బాగుంటుందని నిర్మాతలు భావించారు. అందుకే పండుగకు వచ్చేస్తున్నాం. నేను ప్రేక్షకుల నుంచి వచ్చిన వాడినే. సంక్రాంతికి హీరోల సినిమాలు చూసి ఎంజాయ్ చేసిన వాడినే. అలాంటి కథానాయకుల సినిమాలతో నా సినిమా రావడం చాలా ఆనందంగా ఉంది. ఇంత గొప్ప స్థాయికి చేర్చిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. తప్పకుండా 'అనగనగా ఒకరాజు' సినిమా మీ అందరికీ నచ్చుతుంది. చూసి ఎంజాయ్ చేయండి' అని కోరాడు. ఇది తన మూడో సంక్రాంతి చిత్రమని.. మీరు ఈ మూవీపై చూపించబోయే ప్రేమ కోసం ఎదురుచూస్తున్నానని చెప్పింది హీరోయిన్ మీనాక్షి చౌదరి.



# పొలిటికల్ డ్రామాతో విశ్వక్ సేన్

యంగ్ హీరో విశ్వక్ సేన్ డిఫరెంట్ స్టోరీస్ ఎంచుకుంటున్నాడు. యూత్ టార్గెటెడ్ కంటెంట్‌తో దూసుకుపోతున్నాడు. ప్రస్తుతం అనుదీప్ డైరెక్షన్‌లో 'ఫంకీ' మూవీ చేస్తున్న హీరో.. ప్యూర్ కామెడీతో సక్సెస్ కొట్టేందుకు రెడీ అవుతున్నాడు. అయితే తర్వాతి ప్రాజెక్ట్ మరింత విభిన్నంగా ఉండబోతున్నట్లు టాక్. ఈ సారి పొలిటికల్ డ్రామాతో అలరించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన టాపిక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అధికారాన్ని దక్కించుకునేందుకు, అధికార పీఠాన్ని అధిరోహించేందుకు రక్తం ఎలా ఏరులైపారుతుంది? ఎంత మంది జీవితాలను మట్టు పెట్టి అందలం ఎక్కుతున్నారు? అనే స్టోరీతో ఈ మూవీ ఉండబోతున్నట్లు సమాచారం. కాగా రేపు అనౌన్స్‌మెంట్ టీజర్ ఉండబోతున్నట్లు తెలుస్తోంది. దీనిపై స్పందిస్తున్న అభిమానులు.. ఈ మూవీ కచ్చితంగా బాక్సాఫీస్‌ను షేక్ చేస్తుందని అంటున్నారు.



# ఆ ఒక్క క్షణం పూర్తిగా మార్చేసింది

టాలీవుడ్ నటి శ్రద్ధాదాస్ నటిగా, ఐటమ్ గర్ల్‌గా ప్రేక్షకులను మెప్పించింది. ఒకప్పుడు స్టార్ హీరోలతో నటించిన ఈ భామకు ప్రస్తుతం అవకాశాలు పూర్తిగా తగ్గిపోయాయి. దీంతో అడపా దడపా చిత్రాల్లో నటిస్తూ.. ఇండస్ట్రీలో రాణిస్తోంది. తెలుగులో మాత్రం చివరగా 'గరుడవేగ'లో కనిపించింది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన సినీ ప్రయాణం గురించి భావోద్వేగంగా మాట్లాడింది. కెరీర్ ప్రారంభ దశలో ఎదురైన ఒక చిన్న అవకాశం ఎలా తన జీవితాన్ని పూర్తిగా మార్చేసిందో ఆమె వివరించింది. "అల్లు అర్జున్‌తో కలిసి పనిచేయాలన్న కోరిక నా మనసులో చాలా ఏళ్ల నుంచి ఉంది. హైదరాబాద్‌లో ఉన్న రోజులలో ఆయన పోస్టర్‌ను చూసి, "ఏదో ఒక రోజు తప్పకుండా ఆయనతో కలిసి పని చేస్తాను" అని మనసులో అనుకున్నా. ఆ సమయంలో అది ఒక కలలా అనిపించినా, అదే కల కొద్ది గంటల్లో నిజమవడం తన జీవితంలో మర్చిపోలేని మలుపుగా మారింది. నేను హైదరాబాద్ నుంచి విమానాశ్రయానికి కూడా చేరుకోకముందే 'ఆర్య 2' సినిమా నుంచి కాల్ వచ్చింది. ఆ ఒక్క ఫోన్ కాల్ తన జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. అల్లు అర్జున్ సరసన నటించే అవకాశం రావడంతో నా కెరీర్ ఒక్కసారిగా కొత్త మలుపు తిరిగింది. 'ఆర్య 2' (Arya 2)తర్వాత నాకు వరుసగా అవకాశాలు వచ్చాయి.. అలా ఏకంగా 13 సినిమాల్లో నటించే అవకాశం లభించింది. కానీ ఆ ఒక్క ప్రాజెక్ట్ నా జీవిత దిశను మార్చి, నన్ను ఇండస్ట్రీలో నిలబెట్టింది. అల్లు అర్జున్‌తో కలిసి పని చేయడం నాకు గొప్ప గౌరవంగా, అదృష్టంగా భావిస్తున్నా. ఆయనతో పనిచేసిన అనుభవం ఎంతో ప్రేరణనిచ్చింది.. నటిగా ఎదగడంలో కీలక పాత్ర పోషించింది. ఒక చిన్న కల ఎలా పెద్ద అవకాశాలకు దారి తీస్తుందో నా జీవితమే ఉదాహరణ" అంటూ భావోద్వేగానికి గురైంది. ఇక ఈ విషయంపై నెటిజన్లు రకరకాల కామెంట్లు పెడుతున్నారు. ఎంత అయినా ఐకాన్ స్టార్‌తో నటించడం గ్రేట్ అని ప్రశంసలు కురిపిస్తున్నారు.




# ఆశలతో.. కొత్త సంవత్సరంలోకి

**నూతన వేడుకలను ఉమ్మడి ఆదిలాబాద్ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా యువత మస్త్‌గా ఎంజాయ్ చేశారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలకడం కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు స్నేహితులతో కలిసి వేడుకల్లో పాల్గొనేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముఖ్య పట్టణాలు, ఫాం హౌజ్‌లు, హెూటళ్లను ముందుగానే బుక్ చేసుకున్నారు. మంగళవారం ఉదయం నుంచే మాంసం, మద్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. పోలీస్‌శాఖ డీజేల నిషేధం, డ్రంకెన్ డ్రైవ్ ఆంక్షలు విధించినప్పటికీ 31న రాత్రి యువత పెద్ద మొత్తంలో పార్టీల్లో మునిగి తేలింది. మ్యూజిక్ సిస్టం ఏర్పాటు చేసి, డ్యాన్సుల్లో మునిగి తేలారు.**









## నయా జోష్... 2026
## కొత్త సంవత్సరం.. కోటి ఆశలు
## జోరందుకున్న మద్యం, మాంసం విక్రయాలు
## కేక్‌లకు భలే గిరాకీ
## ఆనందోత్సవాల్లో మునిగి తేలిన యువత
## మార్కెట్‌లో న్యూ ఇయర్ సందడి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
కొత్త సంవత్సరానికి కొంగొత్త ఆశలతో జిల్లా వాసులు స్వాగతం పలికారు. 2025 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ.. 2026కు స్వాగతం పలుకుతూ బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు పట్టణంతో పాటు జిల్లావ్యాప్తంగా యువత కేరింతలతో హంగామా చేశారు. తమ ఆశలు ఫలించాలని, కోరికలు నెరవేరాలని ఆకాంక్షిస్తూ న్యూ ఇయర్‌కు వెల్‌కమ్ చెప్పారు. ఈ సంవత్సరంలో మంచి వర్షాలు కురిసి పంటలు పండాలని రైతులు, వ్యాపారాలు వృద్ధి చెందాలని వ్యాపార వర్గాలు, వేతనాలు పెరగాలని ఉద్యోగులు, పోస్టులు భర్తీ చేయాలని నిరుద్యోగులు, ప్రజల్లో తమ పలుకుబడి పెరగాలని రాజకీయ నాయకులు.. ఇలా ఎవరికి వారు తమ ఆశలు. ఆశయాలు నెవరేరాలని నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అనంత విశ్వంలో కాలచక్రపు పొత్తిళ్లోకి 2025 సంవత్సరం చేరిపోయింది. ఎన్నో తీపి చేదుగుర్తులను మనకు వదిలి మరలిపోయింది. ఆనందోత్సహాలను, నూతనోత్తేజాన్ని నింపి కొత్త అనుభూతుల్ని పంచేందుకు 2026 మన ముగింట నిలిచింది. గత చరిత్రతో కూడిన వర్తమాన అంశాల అనుభవాలు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపంలో అందించేందుకు నూతన సంవత్సరం వచ్చింది. ఈక్రమంలో డిసెంబరు 31ని చిరకాలం గుర్తుండి పోయే ఓ కమ్మని తీపిగుర్తుగా ఘనంగా జరుపుకోవడానికి పట్టణమంతా సిద్ధమైంది. వస్తువుల కొనుగోళ్లతో మార్కెట్‌లో సందడిగా కనిపించింది. రాత్రి 12 గంటల సమయంలో వేడుకలు జరుపుకోవడానికి యువతతో పాటు అన్నివర్గాల ప్రజలు సంసిద్ధులయ్యారు. కళాశాలలు, గురుకులాలు, వసతి గృహాల్లో రాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు సిద్ధం చేసుకున్నారు.

**జోరుగా మాంసం, మద్యం విక్రయాలు..**
వేడుక అంటేనే జోష్, ఎంజాయ్. మధ్యాహ్నం నుంచే మాంసం విక్రయాలు కొనసాగగా మద్యం షాపుల వద్ద సందడి కనిపించింది. పార్టీలు జరుపుకోవడానికి వేదికలను వెతుక్కున్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు విభిన్న వంటకాలను తెప్పించుకొని రుచులు ఆస్వాధించారు. జిల్లా అంతా పలు చోట్ల ఏర్పాట్లు చేసిన కేకుల దుకాణాలు, బేకరీల వద్ద యువత, విద్యార్థుల సందడి కనిపించింది. వస్త్ర నిలయాలు, వ్యాపార సంస్థల వద్ద మహిళలు తమకు నచ్చిన వస్త్రాలు, వస్తువులు, రంగురంగుల ముగ్గులను కొంటూ కనిపించారు. ద్విచక్రవాహనాలపై కుర్రకారు షికారు చేస్తూ హ్యాపీ న్యూయర్ అంటూ అరుపులతో ఎంజాయ్ చేశారు. జనవరి 1కి స్వాగతం చెబుతూ తమ ఇళ్లలొగిళ్లను రంగులమయం చేసేందుకు రంగులను, టపాసులను కాల్చడానికి పలురకాల బాంబులు, తారాజువ్వలను కూడా కొనుగోలు చేశారు. దూర దేశాల్లో, పలు ప్రాంతాల్లో ఉన్న వారికి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. న్యూ ఇయర్ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ నితిక పంత్ ఆదేశాల మేరకు జిల్లాలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమయ్యారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పోలీసు సబ్ డివిజన్ పరిధిలో డీఎస్పీ, ఏఎస్పీల ఆధ్వర్యంలో సీఐలు, ఎస్సైలు ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.



### అభివృద్ధి పనులపై ప్రచారం అవుతున్న

# ఆ అంశాలు అవాస్తవం

- ఎవరికైనా ఏమైనా అనుమానం ఉంటే క్షేత్రస్థాయిలో నివృత్తి చేస్తాం
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల్ సంచాయి జన బాగీదారి కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఎంపికై అవార్డు పొందిందని, జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న అంశాలు పూర్తిగా అవాస్తవమని, ఈ విషయంలో ఎవరికైనా ఏమైనా అనుమానం ఉంటే క్షేత్రస్థాయిలో నివృత్తి చేస్తామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండలం పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల్ సంచాయి జన బాగీదారి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులు, సిబ్బంది కష్టపడి పని చేస్తేనే జాతీయ స్థాయిలో గుర్తింపు లభించి జిల్లాకు అవార్డు వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సి.ఎస్.ఆర్., డిఎంఎఫ్టి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి పనుల పురోగతి ఫోటోలను సంబంధిత పోర్టల్‌లో అప్ లోడ్ చేయడంతో పాటు పనుల జియో టాగింగ్ జరిగిందని తెలిపారు. జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై నెల రోజుల పాటు కేంద్ర ప్రభుత్వ బృందం రాండం విజిట్ చేసి పనులను నిర్ధారించిన తరువాత ఫోటోలు అప్ లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సహాయం లేకుండా ప్రజలు వ్యక్తిగతంగా చేసుకున్న పనులకు సంబంధించి పబ్లిక్ పోర్టల్ లో ఫోటోలు అప్ లోడ్ చేయవచ్చని, అంతేకాకుండా క్యాచ్ ద రైన్ పథకంలో సైతం పథకానికి సంబంధించిన ఫోటోలను అప్ లోడ్ చేయవచ్చని, ఈ క్రమంలో ఎవరైనా తప్పుగా పోర్టల్‌లో ఫోటో అప్ లోడ్ చేయవచ్చని తెలిపారు. జల్ సంచాయి జన బాగీదారి కార్యక్రమంలో పనులు పూర్తి స్థాయిలో జరిగి ఎం.బి., మస్టర్ లను నిర్ధారించిన అనంతరం ఫోటోలు అప్ లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో వస్తున్న ఫోటోలకు, అవార్డుకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా జిల్లా యంత్రాంగానికి అప్రతిష్ట తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు అవాస్తవాలను నమ్మవద్దని, అవాస్తవ వార్తలను ఎవరు ప్రచారం చేయవద్దని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.





# న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి తనను కలవడానికి వచ్చే సందర్శకులకు జిల్లా యంత్రాంగం తరపున ఒక వినూత్నమైన, సామాజిక బాధ్యతతో కూడిన విజ్ఞప్తి చేశారు. సాధారణంగా నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులను కలవడానికి వచ్చే వారు బొకేలు, శాలువాలు, స్వీట్లు తీసుకు వచ్చే ఆనవాయితీ ఉందని, అయితే ఈసారి ఆ సంప్రదాయానికి భిన్నంగా, సమాజానికి ప్రత్యక్షంగా ఉపయోగపడే



విధంగా బహుమతులు తీసుకురావాలని కలెక్టర్ కోరారు. దీనివల్ల విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరిగి, పఠన అలవాటు మరింత బలపడుతుందని కలెక్టర్ తెలిపారు. అలాగే బొకేలు, శాలువాల బదులు పేదలకు ఉపయోగపడే వస్తువులను మాత్రమే బహుమతులుగా తీసుకురావాలని సూచించారు. దుప్పట్లు (బ్లాంకెట్స్), పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, పెన్నులు, స్టేషనరీ సామగ్రి వంటివి ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన వస్తువులను జిల్లాలోని పేద ప్రజలకు, నిరుపేద విద్యార్థులకు పంపిణీ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ వివరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి క్యాంపు కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరిని కలవడంతో పాటు, వారి శుభాకాంక్షలను సాదరంగా స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.



### ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రత

# నియమాలు పాటించాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో విద్యార్థులకు, తల్లిందండ్రులు, ఉపాధ్యాయులకు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో సంకల్పం తీసుకొని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు. బైక్ డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్, కార్ డ్రైవింగ్ లో సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని, డ్రైవింగ్‌లో సెల్ ఫోన్ వాడకూడదని, డ్రింక్ అండ్ డ్రైవ్ అస్సలు చేయకూడదని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. వస్తువుల కొనుగోలుకు పిల్లలను వాహనాలు ఇచ్చి మార్కెట్ కి పంపవద్దని, 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలను ఇవ్వొద్దని సూచించారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, ఆటో, పాఠశాల వాహనాల డ్రైవర్లుకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఫాహిమ సుల్తానా, రంజిత్ కుమార్, రవాణా, విద్యాశాఖల అధికారులు, డ్రైవర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



### మద్యం విక్రయిస్తున్న

# దాబా ఓనర్‌పై కేసు

**ఇచ్చోడ, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చోడ మండలం బజార్హత్నూర్ వెళ్లే దారిలో ఉన్న ఫ్రెండ్స్ దాబా యజమాని చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ సీఐ బండరి రాజు తెలిపారు. కొద్దిరోజులుగా వైన్స్ షాప్ నుండి అక్రమంగా మద్యం తీసుకువచ్చి దాబా నందు మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రాగా తనిఖీ చేసిన సిబ్బందికి మద్యం అమ్ముతున్నట్లు పట్టు పడడం జరిగిందని తెలిపారు. దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు అనుమతులు లేవని అనుబంధనలో అతిక్రమించిన దాబా యజమానులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

### మద్యం సేవించి

# డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

**తాంసి, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాంసి బింపూర్ ఎస్సై జీవన్ రెడ్డి. విక్రమ్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా మద్యం సేవించి వాహనాలతో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అదేశంలో బుధవారం ఆయా మండలాల్లోని జాతీయ అంతర్జాతీయ రహదారులపై పోలీస్ సిబ్బందితో కలిసి ఉదయం నుండి స్పెషల్ డ్రైవ్ వాహన తనిఖీలతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతు నూతన సంవత్సరంతో పాటు అన్ని పండుగలు సంతోషంగా జరుపుకోవాలని మద్యం సేవించి వాహనాలు నడపడం అనుకోకుండా ప్రమాదాలు




జరిగితే ఆ వ్యక్తిపై ఆధారపడి ఉన్న కుటుంబం పూర్తిగా చిన్నభిన్నమైపోతుంది ఒక్కసారి తమ కుటుంబాన్ని గుర్తు చేసుకొని మద్యం సేవించడం మాని మద్యం సేవించి వాహనాలు నడపడం మానుకోవాలని ముఖ్యంగా యువకులు మద్యం సేవించి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం వాహనాలు సీజ్ చేయడం లైసెన్సులను రద్దు చేయడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# చేసిన సేవలే శిరస్థాయిగా గుర్తుండిపోతాయి

**జన్నారం, డిసెంబర్ 31 (ప్రభాత సమాచారం)**
ఉద్యోగంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయని సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాముగా కమలాకర్ అన్నారు. బుధవారం జన్నారం మండలం తహసీల్దార్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేయుచున్న చిట్ల రాజమనోహర్ రెడ్డి ని సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం నాయకులు గోపి సత్యనారాయణ, చందులాల్ తో కలిసి తహసీల్దార్ కార్యాలయం లో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తహసీల్దార్ గా జన్నారం మండల ప్రజలకు ఉపాధ్యాయ ఉద్యోగులకు ముఖ్యంగా మండలంలోని విద్యార్థులకు ఎనలేని సేవలు చేసి నందుకు వారిని అభినందించారు. వారి శేష జీవితం ఆనందంతో సుఖశాంతులతో గడపాలని కోరుకుంటున్నామన్నారు.

